క్లుప్తంగా

'ఉపాధి పనులు కల్పించండి'



నిజాంసాగర్(జుక్కల్) : ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ మంగళవారం మండలంలోని గోర్గల్‌లో జీపీ కార్యాలయాన్ని కూలీలు ముట్టడించారు. ఉపాధి పనుల కోసం డిమాండ్ రాసిచ్చినప్పటికీ పంచాయతీ కార్యదర్శి మోహన్ పట్టించుకోవడం లేదని కూలీలు ఆరోపించారు. కూలీ పనులు కల్పించి తమను ఆదుకోవాలని కూలీలు పంచాయతీ కార్యదర్శి మోహన్‌ను నిలదీశారు. ఉపాధి పనుల కోసం ముందుకొచ్చిన కూలీలకు పనులు కల్పించి ఆదుకుంటామని ఎంపీడీవో గంగాధర్ కూలీలకు హామీ ఇచ్చారు. దాంతో కూలీలు తమ ఆందోళనను విరమించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ఎల్లారెడ్డి : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు, యోగా గురువు రాంరెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిలో నిర్వహిస్తున్న యోగా శిబిరాన్ని ఆయన సందర్శించారు. ప్రతిరోజు యోగా చేయడం వలను ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగా, ధ్యానం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి పతంజలి యోగా గురువు నాగరాజు గౌడ్, నర్సింహారావు తదితరులున్నారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25కు గాను సంబంధించి డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఇన్‌చార్జి ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఫస్టియర్‌లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీజెడ్సీ, కంప్యూటర్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు తెలిపారు. మే 6వ తేదీ నుంచి 25వ తేదీ వరకు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా ఆఫ్‌లైన్‌లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బీఏ అడ్మిషన్ల కోసం 9492795524, బీఎస్సీ అడ్మిషన్ల కోసం 9490007424, బీకాం కోసం 9701155512, 9492795795లో సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్ నాయకులకు సన్మానం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెంకన్న, ప్రభాకర్, బోరంచ సాయిలును కాంగ్రెస్ నాయకులు మంగళవారం సన్మానించారు. వెంకన్న, ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజక వర్గ ఇన్‌చార్జీలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా బోరంచ సాయిలును నియామకం కావడంతో వారిని కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు.

ప్రియాంకాగాంధీ సభను సక్సెస్ చేయాలి



దోమకొండ : జిల్లా కేంద్రంలో ఈనెల 11వ తేదీన జరుగనున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం పార్టీ మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 11వ తేదీ ఉదయం క్లాసిక్ ఫంక్షన్‌హాల్‌లో ప్రియాంకగాంధీ ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు ఐరేని నర్సయ్య, నర్సారెడ్డి, శంకర్‌రెడ్డి, నల్లపు శ్రీనివాస్,అబ్రబోయిన స్వామి, సీతారం సీతారం మధు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



బాన్సువాడ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సతీమణి మంజులరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని చైతన్య కాలనీ, శాంతినగర్, తాడ్కోల్ డబుల్ బెడ్ రూం కాలనీల్లో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. సురేశ్‌షెట్కార్‌ను గెలిపించాలన్నారు. నాయకులు సాయి శరణ్య, పాత బాలకృష్ణ, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

నాయకులకు వేసవి సెగ

- జోరందుకున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం
- ఎండ భయంతో బయటకు వెళ్లలేకపోతున్న నాయకులు
- ఉదయం, సాయంత్రం వేళల్లోనే ప్రచారాలు
- మజ్జిగ, నీళ్ల ప్యాకెట్లు ఇస్తూ ఓటర్లకు గాలం



మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తున్న నాయకులు



ఉపాధి పనుల వద్ద ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

బీబీపేట : రాష్ట్రంలో నేతలకు ప్రత్యర్థుల రాజకీయాల నుంచి సెగ ఏ మేరకు తగులుతున్నా ఎండల తీవ్రత కారణంగా రాజకీయ సెగ మాత్రం తగులుతోంది. ప్రస్తుతం ఓ వైపు రాజకీయ హీటు, మరోవైపు ఎండల సెగతో నాయకులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎండల తీవ్రత ఉన్న ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 3 గంటల మధ్య ప్రచారాన్ని వాయిదా వేసుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎండల నుంచి నాయకులకు పెద్దగా ఎఫెక్ట్ కనిపించలేదు. కానీ ఇప్పుడు మాత్రం పూర్తిగా ఎన్నికల ముఖచిత్రం మారింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మరో మూడు రోజులు ఉన్న నేపథ్యంలో అటు నాయకులు ఓటర్ల ఇంటింటికీ పరుగులు పెడుతున్నారు. పోలింగ్ ఈ నెల 13న జరగనుంది. సాధారణ ఉష్ణోగ్రతలు ఓ రేంజ్‌లో పెరిగిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే ఎండలు మంటలు పుట్టిస్తోంది. ఉదయం 8 గంటల నుంచే కామారెడ్డి జిల్లాలోనూ వడగాడ్పులు పెరిగిపోయాయి. దీంతో సాధారణ ప్రజలు బయటకు రావాలంటేనే బెదిరిపోయే పరిస్థితి ఏర్పడింది. అంతిమంగా ప్రచారంలో ఉన్న నాయకులపైనే ప్రభావం చూపిస్తోంది.

తెల్లవారుజాము నుంచే..

దీంతో కొందరు నాయకులు తెల్లవారుజామున 5 గంటల నుంచే నాలుగు రోడ్ల కూడళ్లలో ఉన్న టీ దుకాణాల వద్ద ప్రచారం చేస్తున్నారు. ఆరు గంటలకే ఇంటింటి బాట పడుతున్నారు. అయినప్పటికీ ప్రజలు ఆ సమయంలో బిజీగా ఉంటుండడంతో నాయకులు ఆశించిన మేరకు రియాక్షన్ రావడం లేదు. దీంతో సాయంత్రం 6 గంటల తర్వాత కానీ రాజకీయంగా దూకుడు ఉత్సాహం కనిపించడం లేదు. అయితే అందరూ అదే సమయంలో ప్రచారం చేస్తుండడంతో కొన్ని ముఖ్యమైన పార్టీలకు మాత్రమే ప్రాధాన్యం లభిస్తోంది.

ఎత్తుకు పైఎత్తులు

ఓటర్లను మరింత చేరువ చేసుకునేందుకు ఆయా పార్టీల నాయకులు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఉదయం పూట ఉపాధి హామీ పనులకు వెళ్లే ప్రజల వద్దకు మజ్జిగ, నీళ్ల, కూల్‌డ్రింక్స్ ప్యాకెట్లతో ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతీ పార్టీ నాయకులు ఈ ప్యాకెట్లను ప్రజలకు అందజేస్తూనే ఆయా పార్టీల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లో చల్లటి నీళ్ల డబ్బాలను సైతం ఉపాధి హామీ కూలీల వద్దకు పంపుతూ వారిని ఓటు వేయాలని అడుగుతున్నారు. ఈసారి ఎండలు రాజకీయ ప్రచారాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారు.

ఆస్పత్రుల్లో మానసిక వైద్యసేవలు



అవగాహన కల్పిస్తున్న వైద్యుడు రమణ

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ ఆస్పత్రుల్లో మానసిక వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా మానసిక వైద్య నిపుణులు రమణ అన్నారు. వైద్య సిబ్బంది మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని కామారెడ్డి జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రమణ పిలుపునిచ్చారు. రామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బందికి మంగళవారం మానసిక ఆరోగ్యంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ సమాజంలో మానసిక అనారోగ్య కారణం చేత చాలామంది అవగాహన లేమితో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి ప్రత్యేక చికిత్స ద్వారా, కౌన్సెలింగ్‌తో నయం చేయవచ్చన్నారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా జిల్లా ఆస్పత్రి కామారెడ్డిలో ప్రత్యేక చికిత్స, ఉచిత మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త వంగ రాహుల్ కుమార్, రామారెడ్డి వైద్యాధికారి సురేష్, హెల్త్ ఎడ్యుకేటర్ భీం, సూపర్ వైజర్ జానకి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ మళ్లీ ప్రధాని కావడం పక్కా..



బ్రాహ్మణపల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



బురుగుపల్లిలో..



మల్కాపూర్‌లో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని పలు గ్రామాలలో బీజేపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, శివానగర్ తదితర గ్రామాలలో బీజేపీ రాష్ట్ర నాయకులు పైల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలుతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : దేశాభివృద్ధి కావాలంటే మరోసారి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని కావాలని బీజేపీ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బురుగు పల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ఇంటంటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి బీబీ పాటీల్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు అశోక్ పటేల్, కృష్ణ పంతులు, కటికే అశోక్ తానాజీ తదితరులున్నారు.

బీబీపేటలో..

బీబీపేట : బీజేపీ జనతా యువమోర్చా రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మండల బీజేవైఎం శాఖ అధ్వర్యంలో మంగళవారం మల్కాపూర్ గ్రామంలో నమో యువ సంకల్ప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేవైఎం మండలాధ్యక్షుడు పోసు శివ మాట్లాడుతూ

అమలు కాని హామీలిచ్చారు



పిట్లంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోర్లంలో..



తాడ్వాయి మండలం ఎండ్రియాల్‌లో..

రామారెడ్డి : మండంలోని రెడ్డిపేటలో జహీరాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గర్గుల్ రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రమైన పిట్లంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సాగౌడ్ మాట్లాడుతూ ఎంపీగా గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, లక్ష్మన్, నవీన్, భాస్కర్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తండాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మహ్మద్ అబ్దుల్ అలీ, గోలి వసంతం తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లం గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి బీసీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు ఎస్.నర్సింలు, కమటాల శ్రీనివాస్‌రెడ్డి, పర్వారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి తదితరులున్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని ఎండ్రియాల్, చందాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింలు, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, రమేశ్‌రావు, గోపాల్‌రావు తదితరులున్నారు.

మాచారెడ్డి : బీఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మంగళ వారం బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హంజీ నాయక్,నాయకులు శ్రీధర్ రావు,కిషన్,అబ్దుల్ ఖాన్,భాస్కర్ ఉన్నారు.



మాచారెడ్డిలో..

నేటితో పోస్టల్ బ్యాలెట్ గడువు ముగింపు



మద్నూర్(జుక్కల్) : బుధవారంతో పోస్టల్ బ్యాలెట్ గడువు ముగుస్తుందని ఓటు హక్కును ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి ముజీబ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యలయంలోని పోలింగ్ కేంద్రంలో మంగళవారం పోస్టల్ బ్యాలెట్‌లో ఉద్యోగులు తమ హక్కును వినియోగించుకున్నారు. ఇప్పటి వరకు 706 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు తెలిపారు. బుధవారం చివరి రోజని ఉద్యోగులు ఓటు వేయాలని ఆయన తెలిపారు.

బీజేపీలో పలువురి చేరిక



పిట్లం(జుక్కల్) : మండలంలోని ధర్మారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామానికి చెందిన ఇతర పార్టీలకు చెందిన పలువురు మంగళవారం బీజేపీ పార్టీ నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. వారికి బీజేపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివాజీరావ్, అశోక్‌రావ్, మంచి శోధర్ తదితులు పాల్గొన్నారు.

చలివేంద్రాలతో ప్రజలకు ఎంతో మేలు



భిక్కనూరు : చలివేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని మాజీ ఎంపీపీ తొగరి సుదర్శన్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలం కాచాపూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు తొగరి దశరథం, తొగరి మురళి, హన్మని శ్రీనివాస్, కొండ మడుగు భూమయ్య, బండారి సాయికృష్ణ, రాజశేఖర్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌తోనే భరోసా



బాన్సువాడ: బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు భరోసా కలుగుతోందని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో 9,11, 13 వార్డుల్లో పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో గూడెంగల్లీ ప్రజలు తనపై ఉంచిన నమ్మకం మరువలేనిదని, భవిష్యత్‌లో ఇలాగే ఆశీర్వాదం ఉండాలని కోరారు. ప్రతిసారి ఎన్నికల్లో గూడెంగల్లీ నుంచే అత్యధిక మెజార్టీ సాధించానని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీ సాధించేలా కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ నేతల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని సూచించారు. నాయకులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, జంగం గంగాధర్, గడుమల లింగం, కనుకుట్ల రాజు, బోలబోయిన శేఖర్, తదితరులున్నారు.

వ్యాపారులకు అండగా ఉంటాం

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

భిక్కనూరు : వ్యాపారులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉండి సమస్యలు పరిష్కరింపజేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మంగళవారం భిక్కనూరు ఆర్యవైశ్యులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరి ప్రభుత్వమన్నారు. వ్యవసాయరంగం బాగుంటే మిగితా అన్నిరంగాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కామారెడ్డి ప్రజల చిరకాల స్వప్నమైన ప్రాణహిత చేవేళ్ల 22వ ప్యాకేజీని పూర్తి చేయించి వ్యవసాయానికి నీరు అందిస్తామన్నారు. కాంగ్రెస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్ మద్దతిచ్చి గెలిపించాలని ఆయన కోరారు. తాను అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల మధ్యనే ఉన్నానన్నారు. ఒక్కో వ్యాపారి వంద మందిని ప్రభావితం చేయగలడని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గంగెళ్లి మధుసూదన్ కోశాధికారి కొడిప్యాక అంజనేయులు, ఉపాధ్యక్షుడు అతిమాముల రమేష్, ప్రతినిధులు శ్రీరాం చంద్రశేఖర్, చీకోటి నాగభూషణం, గూడెపు రాజేందర్, అల్లాడి రమేష్, గంగెళ్ల జగదీశ్వర్, గూడెపు చంద్రమౌళి శ్రీరాం, కొండూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలుపుతోనే ఇందిరమ్మ రాజ్యం



భిక్కనూరులో మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు



కొత్తపల్లి గ్రామంలో..



మద్నూర్‌లో..



శివాయిపల్లిలో..

భిక్కనూరు : కాంగ్రెస్ గెలుపుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమవుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలో నిర్వహించిన కుల సంఘాల ముఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, విండో చైర్మన్ గంగళ్ల భూమయ్య,లింబాద్రి, మైపాల్‌రెడ్డి ఉన్నారు.

ఎల్లారెడ్డి : కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌కు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. 5వ వార్డు పరిధిలోని గండి మాసానిపేట, కొత్తపల్లి గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వినోద్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు గోపి, శేకావత్, సాయాగౌడ్, వెంకటేశం తదితరులున్నారు.

మద్నూర్(జుక్కల్) : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దరాస్ సాయిలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి, లక్ష్మణ్, కుషాల్, రమేశ్, రాజు, రవి, సంతోష్ మేస్త్రి, విఠల్ తదితరులున్నారు.

రాజంపేట : రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేశారు. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి శ్రీ సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. గ్రామ అధ్యక్షులు నిట్టూరి ఆనందరావ్, గ్రామ యూత్ అధ్యక్షులు నాలుక స్వామి, సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీనివాస్ రెడ్డి, రామారావు, రాజిరెడ్డి తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లోనూ గెలిపిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని బోర్లం గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి అన్నారు. మంగళవారం సురేశ్‌షెట్కార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు గొబ్బురు జనార్దన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సునుగురు బస్వయ్య, మన్నె గంగారాం తదితరులున్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. తాడ్వాయితో పాటు కరడ్‌పల్లి, దేవాయిపల్లి, చందాపూర్, సంగోజీవాడి తదితర గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్యాంరావు తదితరులున్నారు.

మాచారెడ్డి : కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సోమారంపేటలో ప్రచారం చేశారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నౌసిలాల్,నాయకులు గణేష్ నాయక్, సదార్ నాయక్ ఉన్నారు.



మాచారెడ్డిలో..



బాన్సువాడ రూరల్‌లో..



తాడ్వాయి మండల కేంద్రంలో..

కేసీఆర్ సభకు బీఆర్ఎస్ నాయకులు



సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీబీపేట : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కామారెడ్డిలో నిర్వహించిన కేసీఆర్ కార్నర్ సమావేశానికి బయల్దేరి వెళ్లారు. ఆయా గ్రామాల నుండి ఆటోలు, డీసీఎంలు తదితర వాహనాల్లో భారీ ఎత్తున బయల్దేరి వెళ్లారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కామారెడ్డికి తరలివెళ్ళారు. కామారెడ్డిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌కు మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానుండడంతో సమావేశంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్ళారు. మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జలందర్‌రెడ్డి, సతీష్ తదితరులున్నారు.

ఎలారెడ్డి రూరల్ నుంచి..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కామారెడ్డికి తరలివెళ్ళారు. కామారెడ్డిలో నిర్వహించే బీఆర్ఎస్ బస్సు యాత్రకు మాజీ సీఎం కేసీఆర్ రావడంతో మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి సమక్షంలో తరలివెళ్ళారు.

గాంధారిలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కామారెడ్డి పట్టణంలో మంగళవారం నిర్వహించే రోడ్‌షోకు మండలం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. పలుగ్రామాల నుంచి నాయకులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.